
# మినీ కథ

# దప్పి



ఆ వూళ్ళో అన్నీ గుడెసెలే. ఒకే ఒక పెద్ద బంగళాదప్ప.

అది అంబటాల్ల జనం. సూర్యుడు నెత్తిమీద కొచ్చిండు. పసిపిల్లల తల్లులు ఊళ్ళెకు వస్తుంద్రు. పిల్లలకు పాలియ్య. సద్దులు ఊరేగింపులా. పొలాల్లోకి వెళ్ళి పోతున్నాయి.

వారి బుక్కెడుదిన్రా. నీ బాంచన్రా.... బుక్కెడుదిను. ఆల్చమైతెదొరగాడుతర్రా.

నీ యవ్వనేవినపో దొర ఎందుగ్గాడు తడు. నిన్నగొట్టె ఇయ్యాల గొట్టె. ఇగ రోజు గొడుతడా.

"ఏందిరా, ఇయ్యాలగొట్టిండాదొర?.... అదీ ఏవన్నవని అడిగింది" తల్లి ఎల్లవ్వ కొడుకు బాలయ్యను.

"నేనేమన్ననే పెండకడి దియ్యంగ ఓటి మర్శిపోయినా.. గింతదానికి గొత్తడా.... ఇగజూడు ఈపుల సంగతి జూడు. ఎర్రగ దద్దులెట్లచ్చినయో.... నీయవ్వ నే ఎడ్ల కాడికి పోనుపో...."

మాయ్యగాదు నువైతే బుక్కెడు దిన్నా పాయేత్తపా పెండకడి యెందుకు దియ్య లేదురా మరి..? అడిగింది ఎల్లవ్వ.

"మల్ల గట్లనే అంటవేమె. యాకంకళ్ళు దీసిన్నే ఓటి గోళెం సాటుకుంది. నేజూళ్లే. దొరబిచ్చ సప్ప సప్ప గొడుతాడె. నీ యవ్వనే జచ్చినా పోనుపో.... ఎడ్లకాయ" మంచ వెట్టి కూసున్నడు బాలయ్య.

"అయిత మాయెతియి బిడ్డ. నేనచ్చి దొరకు జెప్పుత తియికొట్టకుమని....తప్ప యిందని నువైతె బుక్కెడు సల్లవడిపో. బుదగరిస్తుంది ఎల్లవ్వ కొడుకు బాలయ్యను.

"ఇగో నువొర్రకే. నువ్వచ్చుదేంది. దొరతాడికి తప్పుజేశిన మా దొరనే తంతడు మీదికెల్లి నువ్వచ్చుదేంది. నీయవ్వనీ.... కోపంతోఉరిమి మాట్లాడుతుండు బాలయ్య-చేతులున్న కర్రను నేలకేసి పొడుస్తూ....

కాదురా! బాలుగా ఓర్చుకోవాలా, ఎట్ల మరి గింతదానికి తాడు వేనుదెందుకురా. గిట్లయితె భూమ్మీద ఎట్ల బతుకుతవురా.... కొంగుతో కన్నీళ్ళను తూడ్చుకుంటూ ఓదారుస్తుంది ఎల్లవ్వ. బాంచెన్ ఇంత దిని జల్ది వోదువు రారా! దొర మల్ల గొత్తడు. అని తొందర పెడుతుంది.

ఎల్లవ్వ బుదగరిచ్చి తినపెట్టి ఎడ్లకాడిక్కి వంపింది కొడుకును.

"ఏందే ఎల్ల ఇంతెటో ఉన్నవ్ అడిగిందు పెనిమిటి జానయ్య రూమాలిప్పుకుంటూ. నాకేంబుట్టింది మంచిగనే ఉన్న. పోరని ముండకొడుక్కతోనే ఉంది సావు. ఇదివరదాన్క నా పానశరంబడ్డదు.

"ఏమాయనే...." అడిగిందు జానయ్య ఎల్లవ్వను.

పెండకల్లు దీయంగ గోళెం సాటుకు ఓకడి మర్శిపోయిండట బాల్గాడు. ఇయ్యర మయ్యర గొట్టిండట దొర జవున్నంత.... ఏం దెబ్బలు... ! ఏం దెబ్బలు... పోరంది ల్యాతబొక్కయెగట్లగొడతాడయ.... దొర. కన్నీళ్లు పెచ్చుకుంది ఎల్లవ్వ. భర్తకు జెప్పుకుంటూ....

"ఈ ఆడగోల్ల పోరంతోని ఆసపడది. ఎక్కడవత్తే అక్కడ గోటీలాడె. ఎక్కడ వత్తె ఆడ శిర్రగోనాడె. ఎడ్లనిడిశిపెట్టి కోతికొమ్మాడె.... యాల్లకు దొరదన్నిం దని మొత్తుకోవట్టె..తన్నేమంటె తన్నడా గిసొంటి మోర్టోపు పనులుజేత్తె. అస్సల్ దన్నిండు గ్యానపత్తది.... నాకింతెయినే బోవాలె.... కైకిల్లను పిలువాలె. నాట్లకు దరుమాలె.... ఎక్కడన్నా వోనిపోరడు.. పీన్క్ సొవురాను. అయ్యయ్య ఎంతకని ఎగిత్తం! బాధతో బుక్కెడు తిని గును క్కుంటూ కోపంతో వెళ్ళిపోయిండు జానయ్య పొలం పనుల్లోకి.

బాల్గా దొరమల్లే వన్న అన్నడా బిడ్డా. అడిగింది ఎల్లవ్వ బాలయ్యను. "ఏవంల్లే.. ఇంకేమంటడు అనే అయ్యేపాయే. దాత... పిరాద....? ఈ పంత నిన్ననే పల్గొటె."

కాదుబిడ్డ....మర్లవడద్దు .... వాల్లు దొర లైరి. పెద్దోళ్లయిరి. మనకు జీత మియ్యరు బిడ్డ....బుక్కెడుకూడు కరువై తది గాదు బిడ్డ గంజోగట్ట దివి బత్కాలె. దొర దొర్సాని జెప్పిన పన్లు మంచిగ జేయాలె... ఏదోటి అడుక్క బుక్కాలె .... కడుక్క తాగలె.... ఇంకేంది బిడ్డ. గట్లనే....బాలయ్యను లాలిస్తూ హితబోధ జేస్తుంది ఎల్లవ్వ.

"శెప్పకు.... శెప్పకు శెప్పింజాలు.... ఇగేం జెప్పకు నీ యవ్వ. ఎంత ముద్దుగ జెప్పుతున్నవె.... అవ్వి జెయ్యానట.... ఇవ్వి జెయ్యానట.... ఆ కధూ........ దొరపు క్యానికిత్తుండా జీతం. నే ఎడ్ల కాడికి వోతలేన పేండ కళ్ళు దీత్త లేన....ఆ(....అయ్యకు పుణ్యానికి ఇత్తుందా జీతం కూర్కుకు పొద్దుకు మోట పొలం కాడికి వోతడు మోట్రవెట్ట....అంబటాల్ల దాన్క నాగటికీపాయె .ఇన్ని మనంజేయంగ ఎప్పుడిచ్చెనే దొర పుణ్యానికి ఏమొ సోది వెట్టినవ్. నీ యవ్వ అజ్జేయన్నట. ఇజ్జే యన్నట మల్ల మాట్లాడవ్. కోపంతో గొంగడి ఇంట్లవారేసి మల్లత్తా అని బయట

కెల్లిపోయాడు బాలయ్య.

"పోరడచ్చినాడెల్లి. తినిపోయిండా" జానయ్య అడిగిండు.

ఇంతమందిని కాలవెట్టిండు? దినమింత మోర్దోపు ముండకొడుకయితుండు. బాగ కయిత్కాలు నేర్సిండు-బాల్గాడు. బుద్ధిమాట జెపుతె బుడ్డకోక్కపమట. ఇంక పది దెస్సాలయితే అన్ని మాట్లాడిచ్చే అసమా.... అవ్వో....ఏనన్న గాలిపోని లేవబోయింది ఎల్లవ్వ.

"ఏమన్నదే జానయ్య" అడిగిండు.

"ఏవన్నడా....! వారి బుద్దిగుండాల్రా. దొర దొర్సాని జెప్పినట్లు ఇనాల్రా అంటే నన్ను సోదివెట్టకని తిట్టిండు. వాదేమొ భారతం ఇప్పిండు.. రంకులోడయ్యిండు బాల్గాడు...." ముక్కుమీద వేలేసుకొని విషయమంతా జెబుతుంది జానయ్యతో.

"అయిత మాయెతియ్యే.అనికేమిదె త్లేది తేవె.... పుశ్శెటువాయె పోరడు" అడిగిండు జానయ్య.

ఏమొ....!ఊళ్ళెకు ఎవలోఅచ్చింల్రడట. పాటలు పాడుతుంల్రడట. కశీర్ కాడ ఒకటే ఎ గు రు డ ట. దుంకుడట మల్లత్తా అని అవతల్కి పీకిండు.

రాత్రి పదయింది. మెల్ల మెల్లగ పద కొండవుతుంది. పోరడు రా క పా య ని దోల్కరావోయింది ఎల్లవ్వ....

ఒకటే పాటలు ఆకాశాన్ని తొలుస్తున్నాయి. ఊళ్ళో ఉన్న ఒకే ఒక బంగళ ఆ పాటకు ధ్వనిస్తోంది.

ఏం. గజ్జెల సప్పుడు.

ఏం. డప్పుమోత

"వారీ! పోడ ఇంటికిరావారా" అని చెయ్యి పట్టి గుంజింది ఎల్లవ్వ బాలయ్యను.

"ఆగె....ఏమొ గిప్పు డచ్చినవ్ పీకకు. కొంచెం ఆగి తపో" కసురుకున్నాడు బాలయ్య చెయ్యి వదిలించుకొని.

"నీ దండం బెడుత పారా ఇంటికి ఏమి గిక్కడ గూసున్నవ్....వాల్లు పాడుకుంటే మనకే మత్తదిరా. కాళ్ళ కత్తదా కడుపుల కత్తదా" మళ్ళి అడిగింది ఎల్లవ్వ కొడుకును.

"అవ్వనే తిత్తనేమరి! అస్సల్ పాటలు పాడంగా ఇంటికి రమ్మంటవ్ నీ యవ్వ పొద్దుందాక గొడ్లకాన్నేనాయ్.గిప్పుడనాగిది ఇనాద్దావె..పో .కొంచెం ఆగత్తపో. కోపంతో బాలయ్య ఈసడిచ్చుకున్నాడు.

పోడాబాలుగా! నేబోయి మీ యయ్యన్ దోల్త మరి నీ ఇట్టం. కొట్టి సంపుతడు నాకైతె ఎర్కలే మరి.. ఆఁ అనుకుంటనే పాట వింటుంది ఎల్లవ్వ చెవ్వులు నిక్కరిచ్చి.

పాటలు జోరు హోరెక్కుతున్నాయ్. డప్పు సప్పుల్లు ఊళ్ళె నుంచి సివార్లు దాటినయ్.

పోరడటీపాయె ఎల్లటీపాయెఇదేందురో కథ అని మెల్ల గ పిల్లిద్దరి జాడల్ల జానయ్య వచ్చిండు కశీర్ కాడికి.

"ఏందె ఎల్లి ?ఎంత సేపాయనే నువ్వచ్చి నీయవ్వనీ.." అని తిడుతుండు జానయ్య ఎల్లవ్వను.

"ఏందయా....నీజెప్పు తెఇంటున్నాడయా బాల్గాడు. అదేంది వాల్లతోని ఎట్ల ఎగురుతుండు సూడు. కాల్లునొయ్యంగ. ఎట్లవాడుతుండు సూడునోది నొయ్యంగ. ఎట్ల దప్పుగొడుతుండు సూడు చేతులు రకుతం వేరంగ."

ఆఁ.... నోరు దెర్సిండు జానయ్య.

ఆవె ఎల్లి వీడెప్పుడూ నేర్చుకున్నాడీ ఇయన్నీ.... జానయ్య అడిగిండు.

ఏమోనయా నాకూ్కడ ఇచ్చంత్రం అయితుందయో?.... ఇద్దరి గుండెల్లో సంతోషం తెల్యకుండానే చోటు చేసుకుంది. పాటల్ని తీక్షణంగా వింటూ పాటల్లో బాలయ్యనుచూస్తూ అలాగే నిలబడిపోయారు దంపతులిద్దరూ!

—తోట మహదేవ్

